## గ్లోబల్ గాస్పల్ మినిస్ట్రీస్

# జీవ మార్గానికి మెట్లు

పిల్లల సమ్మర్ స్కూల్

ఎల్మర్ ముడ్రక్




**Children's Summer School**

*by Elmer Murdoch*

# Step up to Life

# పరిచయం – ప్రాముఖ్యమైన మాట



## ప్రియమైన బాలురు, బాలికలు

ఈ రంగుల పుస్తకాన్ని ఎందుకు ముద్రించ వలసి వచ్చిందో మీకు తెలుపుటకు సంతోషిస్తున్నాను. క్రీస్తు ఎంత ప్రశస్తమైనవాడో, తెలుపుతుంది ! ఆయన్ను మీరు స్వంత రక్షకునిగా ఎరుగునట్లు మిమ్ముల్ని నడిపిస్తుంది! మీలో చాలమందికి క్రీస్తు ప్రభువు తెలుసు , మరియు మీరు బైబిలు వచనాలను కంఠత చెప్పగలరని నాకు తెలియును. అది చాల మంచిది! మీ క్రియలను మరియు వైఖరిని ప్రభువు మార్చనట్టయితే ప్రయోజనము లేదు.

మీరు గౌరవించే మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు యితరుల మెప్పును కోరే విధంగా మీరు నడుస్తారు, చేస్తారు. కాని మీరు సంపూర్ణంగా సిద్ధపడక ముందే యితరులను సంతోష పెట్టుటకు క్రీస్తును అంగీకరించరు గదా! మీరు కోరినట్టయితే, ఆయన మీ జీవితంలోకి వస్తాడు. ఆయనను సంతోష పెట్టుటకే ఆయనను ఆహ్వానిస్తారు. వాస్తవికమైన రక్షణ ఏల పొందాలో తెలసినచో, మారు మనస్సు పొందుట నీ భాగ్యము, మరియు నీ బాధ్యత అని గుర్తిస్తావు! పశ్చాత్తాపం క్రీస్తును అంగీకరించేటట్టు చేస్తుంది.

ఈ పుస్తకంలో నీవు మెట్లు గమనిస్తావు! ప్రతి మెట్టు ఒక ఎత్తును, స్థాయిని చూపించి నీవు క్రీస్తును ఎరుగుటలో ఏ మెట్టులో లేదా స్థాయిలో వున్నవో గ్రహించాలి! ఆలోచించాలి! మీలో కొందరికి నిజమైన ఆధ్యాత్మిక అనుభవం జరిగింది! ప్రతి ఆధ్యాత్మిక అనుభవం, రక్షణ అనుభవం కాకపోవచ్చు!

నీ పాపాల నిమిత్తం నిజమైన బాధపడవచ్చు, అంగలార్చనూ వచ్చు! యిది ఆధ్యాత్మిక అనుభవం! కాని అది నిన్ను రక్షించ లేదు. నీవు పశ్చత్తాపపడాలి! విశ్వసించాలి. దేవుడు పిలిచినప్పుడు, నీ హృదయం తెరచి క్రీస్తును నీ హృదయంలోకి ఆహ్వానిస్తావు. అప్పుడు ఆయన నీ జీవితంలో మార్పులు, కూర్పులు జరిగిస్తాడు.

అప్పుడు నీవు మెట్లు త్వరత్వరగా ఎక్కగలవు: క్రీస్తును నీ జీవిత ప్రభువుగా గుర్తించగలవు. ఆ మెట్లు ఎక్కడానికి ఎంత సమయం పడుతుందో నీ మీదనే ఆధారపడి వుంది! ఆలస్యం చేయవద్దు, నీవు లేని మెట్టులో నిన్ను నీవు పెట్టుకోవద్దు.

నీవు మంచివాడవుకావచ్చు, విధేయత కల్గినవాడవు కావచ్చు! లేదా తిరుగుబాటు మనస్తత్వం కల్గినవాడవు కావచ్చు! మంచి పట్టుదల దృఢచిత్తం కల్గిన వాడవు కావచ్చు! పరలోకం చేరడానికి మన మంచితనం పనికి రాదు! క్రీస్తు అవిధేయులకోసం, మంచివారి కోసం చనిపోయాడు! రోమా 3:10. ఈ చిన్న పుస్తకం చదువుట ద్వార నీ మనస్సున వెలుగులు నింపవచ్చు! రోజు, రోజు గ్రహింపు పెరుగుతు వుంటుంది! క్రైస్తత్వము లేక క్రైస్తవుడంటే ఏమిటో ? గ్రహిస్తావు!

చివరి మాట! నీవు రక్షణ ఎలా పొందాలో మేము చెబుతాం! నీవు ఏమై వున్నావో దేవుడు మాత్రమే ఎరుగును! క్రీస్తు ఆత్మ ద్వార కార్యం చేస్తాడు! రోమా 8:16.

ఒకరు క్రీస్తు కోసం నిజమైన తీర్మాణము చేసినవారు, పాపం గురించి, తప్పుడు వైఖరి గురించి భిన్నమైన దృష్టి కల్గి వుంటారు! వారు యేసు ప్రభువును సంతోష పెట్టుటకు ప్రయత్నిస్తారు! జ్ఞాపకముంచుకోండి. పశ్చాత్తాప పడి మారు మనస్సు పొందండి! అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుతారు! నీ విషయంలోను వారి విషయంలోనూ దేవుని చిత్తం! నేను వివరించేదానికంటే ఎక్కువ దేవుడు నిన్ను ప్రేమిస్తాడు!

**పుస్తకం తెరవండి! నీవు ఏ మెట్టుపై వున్నావో తెల్సుకోండి!**

ఎలమర్ హెచ్. ముద్రుక్

**ఏమనుకుంటున్నావు ..................**

– ప్రపంచాన్ని చేసింది ?

– మొక్కలకు మరియు జంతువులకు ప్రాణం ఇచ్చారు ?

– నీవు మాట్లాడే లాగున పని చేసేటట్టు చేశారు?

– నీ గురించి పట్టించుకుంటారు ?

# దేవుడు ఎవరు !

**"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" ఆదికాండం 1:1**


దేవుడు ఏలా వుంటాడో నీవు గ్రహించునట్లు దేవుడు తన కుమారుడైన యేసు క్రీస్తును ఈ భూమిపైకి పంపాడు! దేవునితో సమానుడు కావున తండ్రిని బయలుపర్చగలడు!

**యేసు ప్రభువు ................**

| | | |
|---|---|---|
| మంచివాడు | – | ఆయన ఎన్నడు తప్పు చేయలేదు! చేయడు. |
| జ్ఞానము కలవాడు | – | మంచి ఏదో చెడు ఓదో ఆయనకు బాగా తెల్సు. మంచి తీర్మాణము ఏలా చేయాలో ఆయన చూపిస్తాడు! |
| దయకలవాడు | – | నీవు తప్పులు చేసినప్పుడు దయతో నిన్ను క్షమిస్తాడు! |

అందును బట్టి ప్రతి బాలుడు ప్రతి బాలిక క్రీస్తును ఎరుగుటలో ఆసక్తి చూపాలి!


**దేవున్ని, దేవుని కుమారుడైన యేసుక్రీస్తును గురించి ఆలోచించకుండ, యితర విషయాలపై మనస్సు నిలుపావేమో!**




**మొదటి రోజు -** వెలుగు చేసెను.



**రెండవ రోజు -** ఆకాశము చేసెను.







**మూడవ రోజు -** భూమిని చేసెను.




**నాల్గవ రోజు -**సూర్య చంద్ర నక్షత్రములను చేసెను





**అయిదవ రోజు -** పక్షులను, చేపలను, జంతువులను సృజించేను



**ఆరవ రోజు -**నరుని సృజించెను.



## ఎడవ రోజు - దేవుడు విశ్రమించాడు

**కంఠత వాక్యము:** ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఆది కాండం 1:1


**కథ:** సృష్టి వివరణ

**పాఠ్య భాగము:** ఆది కాండము మొదటి అధ్యాయము

**యేసు ప్రభువును ఎరుగుట అనగా మెట్టు ఎక్కడం లాంటిది! ప్రతి మెట్టు నిన్ను క్రీస్తు యొద్దకు నడిపిస్తుంది!**

నీవు ఎక్కు ప్రతి మెట్టు దేవుడు మరియు క్రీస్తు ప్రేమ నీ పట్ల ఏలా వుందో తెలుపుతుంది!

నీవు తెల్సుకున్న క్షణంలో నీవు ఏ మెట్టుపై వున్నావో గ్రహించాలి !





**"నీ వాక్యమును బట్టి నా అడుగులు స్థిరపరచుము" కీర్తన 119:133**

**మొదటి మెట్టు : నేను లెక్కచేయను**

క్రీస్తు గురించి నీకు చాల ఎక్కువ తెలియునేమో లేదా కొంచమే తెలియునేమో?
ముఖ్యమైన విషయం ఏమిటంటే నీవు లెక్కచేయడం లేదు.

నీ సంగతి ఏంటి?




నీవు ఈ మెట్టుపై ఉన్నావా?

" ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము" హెబ్రీ 2:3



**కంఠత వాక్యము :** ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును . ప్రకటన 20:15


**కథ:** ధనవంతుడు / లాజరు **పాఠ్యభాగము :** లూకా 16: 19-25

**రెండవ మెట్టు : నాకు ఆశగా ఉంది.**

క్రీస్తు యొక్క కథలు విన్నప్పుడు వారికి యింకా తెల్సుకోవాలని వుంటుంది!

నీకు యింకా తెల్సుకోవాలని వుందా?

**"మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణ మనస్సుతో నన్ను గూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు" యిర్మియా 29 : 13**




**ప్రశ్న :**

1. యేసుక్రీస్తుకు జక్కయ్య యింతకు ముందే తెలుసా?
2. నీకు యేసుక్రీస్తు గురించి తెలుసుకోవాలని, ఆశ వుందా? ఆయన నిన్ను ఎరుగునా?
3. యేసుక్రీస్తు ను జక్కయ్య తెలుసుకున్న తర్వాత ఏమి చేసాడు? నీవు ఏమి చేస్తావు?



**కంఠత వాక్యము:** నా యొద్దకు వచ్చువారిని నేనెంత మాత్రము బయటికి త్రోసివేయను.   యోహాను 6:37

**కథ:** జక్కయ్య

**పాఠ్య భాగము:** మార్కు 10: 13-16

## మూడవ మెట్టు: నాకు బాధగా వుంది

**నీవు తప్పు చేసినప్పుడు, తప్పు నిన్ను బాధకు గురి చేస్తుంది!**

యితర బాల బాలికల కన్న మీరు మంచివారు కావచ్చు, దేవుడు "మంచితనమనే" పరీక్ష పెట్టాడు. పరీక్ష కొలమానం పది ఆజ్ఞలు! వాటిని గమనించి నీవు పరలోకం చేరగలవో లేదో చూచుకోమరీ! **నీవు మంచివాడవేనా? నీవు మంచిదానవేనా?**


# పది ఆజ్ఞలు

**నిర్గమ 20: 1-17**

1. **నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.**
2. **దేని రూపమునైనను విగ్రహమునైనను నీవు చేసికొనకూడదు.**
   బొమ్మలైన, జంతువులైన, స్నేహితులైన ప్రాముఖ్యం యివ్వరాదు.
3. **నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు.**
   నీవు ప్రార్థించునప్పుడు యెహోవా నామము మరియు యేసు నామములో ప్రార్థించవలెను.
4. **విశ్రాంతి దినమును పరిశుద్ధంగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము.**
   వారములో ఒక దినమైన సమయమునకు ప్రత్యేకత యివ్వవలెను. అన్నీ కూడ దేవునివే!
5. **నీ తల్లిని నీ తండ్రిని సన్మానించుము.**
   ఎల్లప్పుడు నీ తల్లిదండ్రులకు లోబడండి. లేనట్టయితే పాపము.
6. **నరహత్య చేయకూడదు.**
   ప్రజలను బాధించవద్దు.
7. **వ్యభిచరింపకూడదు.**
   అనాలోచితంగా యితరుల శరీరమును ముట్టకూడదు. ప్రత్యేకమైన ప్రేమను భార్యకోసం లేదా భర్త కోసం దాచుకోవాలి?
8. **దొంగిలకూడదు.**
   నీది కానిది నీవు తీసుకోవద్దు.
9. **అబద్ధ సాక్ష్యం పలుక కూడదు.**
   ఎల్లప్పుడు సత్యమునే పలుక వలెను.
10. **పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు.**

**దేవుని " మంచితనమనే పరీక్ష"**

పాస్ కావాలంటే 100 మార్కులు సంపాదించాలి !




**దేవున్ని అన్ని విషయాలలో సంతోష పెట్టావా?**

**మూడవ మెట్టు : నాకు బాధగా వుంది**

దేవున్ని సంతోషపెట్టక పోవడమే పాపం. నీవు నీ స్వంత మార్గాన్ని ఎన్నుకోవడం కూడా , పాపమే.

నీవు ఎప్పుడైనా పాపం చేశావా?

☐ అవును ☐ కాదా

నీవు మాత్రమే కాదు! అందరు పాపము చేశారని, తప్పుడు మార్గాలను ఎన్నుకున్నారని బైబిలు చెబుతుంది! రోమా 3:23


నీ తల్లిదండ్రులకు, నీ స్నేహితులకు తెలువకున్ననూ, యేసు ప్రభువుకు అన్నీ తెలుసు! నీవు పట్టబడకపోయినా సరే ప్రభువుకు అన్నీ తెలుసు!

నీవు తప్పు చేసినప్పుడు నీకు బాధగా వుంటుందా?

☐ అవును ☐ కాదా

ఎంత?

కొద్దిగా ☐ చాల ☐ మార్పు చెందాలనీ




**"నా దేవా నా దేవా, నా ముఖము నీ వైపు ఎత్తికొనుటకు సిగ్గుపడి ఖిన్నుడనై యున్నాను. మా దోషములను బట్టి."**

చేసిన తప్పులు (పాపాల) విషయమై భాదపడుచున్నావా?
యేసు క్రీస్తు ఆ తప్పులన్ని క్షమించుటకు యిష్టపడుచున్నాడు.

**నీవు చేసిన తప్పు విషయమై బాధపడి ఆ తప్పులను ఒప్పుకొనుటకు?**

☐ అవును ☐ కాదా




**కంఠత వాక్యము :** మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల యేసు మన పాపములను క్షమించి పవిత్రులనుగా చేయును. 1 యోహాను 1:9

**కథ :**తప్పిపోయిన కుమారుడు **పాఠ్య భాగము:** లూక 15: 11-32

**నాల్గవ మెట్టు : పశ్చాత్తప పడుటకు నేను సిద్ధంగా వున్నాను**

పశ్చాత్తపమనగా నీవు వెళ్ళుచున్న మార్గం వీడి క్రీస్తు మార్గంలోకి వచ్చుట.



నీ స్వంత మార్గము ఎన్నుకొనుట స్వార్ధం అవుతుంది!


స్వార్ధంతో కూడిన ఏర్పాట్లు పాపానికి పునాది రాళ్ళ వంటివి!

**స్వార్ధ కోరికలు అనగా "నేనే మొదట" (అనునది)**

- అట్టి వారు దేవున్ని మరియు కుమారుడైన క్రీస్తును దుఖ:పరుస్తారు.
- అట్టి వారు నీకు మరియు యితరలకు కష్టము, నష్టము కల్గిస్తారు.
- అట్టి వారు నిన్ను విచారములోకి నడిసిస్తారు.

**పశ్చాత్తాపం - మారు మనస్సు**


- నేను కాదు క్రీస్తే మొదట అంటారు.
- యింకా పాపం చేయం అంటారు.




**మారు మనస్సు అంటే ఎమిటి ?**

**మారు మనస్సు పొందిన తర్వాత నీవు ఏమి చేస్తావు ?**

"ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని(దేవుడు) మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు". అపోకా 17:30.



**కంఠత వాక్యము :** దేవుడు లోకమును ఏంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవమును పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. యోహాను 3:16

**కథ :** యోనా కథ **పాఠ్య భాగము :** యోనా గ్రంథం

**ఐదవ మెట్టు: నేను విశ్వసిస్తాను**

**విశ్వసించుట అనగా సంపూర్ణంగా నిన్ను నీవే ఆయనకు అప్పగించుకోనుట, నాకు బదులు "క్రీస్తే" నా జీవితంలో అని ఒప్పుకొనుట.**

నీవు ఒక పడవ లేదా నావలో ఎక్కినట్టుగా వుంటుంది! నీవు ఆ పడవలో లేదా ఓడలో ఎక్కి అది నిన్ను నీళ్ళలో మునిగిపోయెటట్టు చేయదని విశ్వసించుట లేదా నమ్మినట్లుగా వుంది!

**క్రీస్తుకు నిన్ను నీవు అప్పగించుకోన్నప్పుడు నీవు చేయకూడనివి ఏమంటే.**

– నీవు నీ తల్లిదండ్రులను సంతోష పెట్టుటకు చేయకూడదు.

– నీ టీచర్నిగాని మంచి స్నేహితున్నిగాని లేదా నీ పాష్టరును గానీ సంతోష పెట్టుటకు చేయకూడదు.

**నీవు చేయాల్సింది.**

–నీవు క్రీస్తును, దేవున్ని సంతోష పెట్టుటకు చేయాలి.

–ఎందుచేతననగా, నీవే కోరుకున్నావు కాబట్టి

– నీ జీవితం మారి, నీ పాపములు క్షమించబడాలి.

ప్రభువైన యేసుక్రీస్తు నీ పాపముల కోసం ప్రాయశ్చిత్తంగా సిలువపై చనిపోయాడు, కాని తండ్రియైన దేవుడు ఆయనను తిరిగి సజీవుడుగా లేపాడు. యిప్పుడు ఆయన సజీవుడు. నీవు ఆయనను నీ జీవిత కెప్టెన్‌గా చేసుకునే సమయం కోసం కనిపెట్టు వున్నాడు.



**నిన్ను నీవు ప్రభువుకు అప్పగించుకోనుటయే విశ్వాసపు అడుగు.**

ప్రభువుతో మాట్లాడండి. నీ పాపాలను పేరు పెట్టి చెప్పండి.  మారు మనస్సు కావాలని చెప్పండి! యింకా ఎప్పుడు పాపం చేయం అని చెప్పండి ! వాటి విషయం యధార్థంగా పశ్చాత్తప పడుతున్నట్టు చెప్పండి! ఆయన్ను క్షమించమని కోరండి!

**"మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" I యోహాను 1:9**

నీవు ఆయనను విశ్వసించినప్పుడు ఆయనే నీలోకి వచ్చి నీలో నివాసము చేస్తాడని బైబిలు చెబుతుంది!  నిత్య  జీవం ఆయనలోనే వుంది గనుక  !  ఆయన నీకు నిత్యజీవము యిస్తాడు.ఆయన నీలో నివసించి ఆయన మంచితనము నీకు యిస్తాడు.


**" దేవుడు నిత్య జీవం దయ చేసెను, ఈ జీవము ఆయన కుమారుని యందు వున్నది." Iయోహాను 5:11**

యిప్పుడు అడగండి! ప్రభువా! నా హృదయంలోకి రండి!  నన్ను నీ కుటుంబంలో చేర్చుకోండి!

నీవు ఆయన్ను నిజంగా నమ్మి, స్వీకరించావో లేదో నీకు తెలియును. ఆయన నీ హృదయంలో నీకు తెలియచేస్తాడు.

**"మరియు మీరు కుమారులైయున్నందున నాయన తండ్రీ, అని మొర్రపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన  హృదయములోకి పంపెను" గలతి 4:6**

ఆయన నీ కోసం చనిపోయినందుకు వందనాలు చెప్పండి!





**కంఠత వాక్యము:** "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము నీవు రక్షణ పొందెదవు" అపొకా 16:31

**కథ:** నోవాహు **పాఠ్యభాగము:** ఆది. కా. 7 వ అధ్యాయం

బాలుడైన మరియు బాలికైన, యేసు ప్రభువును విశ్వసించినవారు, దేవుని కుటుంబంలో చేరినట్టు. నీవు మీ తల్లిదండ్రుల కుటుంబంలో చేరినట్టు చేరాలి!

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" యోహాను1: 12

**ప్రభువైన యేసు నీ జీవితములోకి వచ్చినప్పుడు**

- ప్రభువు నీ జీవితంలో నివసిస్తున్నాడని గ్రహించాలి!
- పరలోకంలో వుంటావని తెల్సుకో!

**నీవు ఈ క్రింది విషయాలు చేయుట ద్వార దేవున్ని సంతోష పెట్టగలవు.**


- నీవు నీ తల్లికీ తండ్రికీ లోబడుతావు !
- యితరుల పట్ల దయతో ప్రవర్తిస్తావు.
- సరైన తీర్మాణము చేస్తావు.
- అబద్దాలు చెప్పవు
- బైబిలు కథలు యిష్టపడుతావు.

**ఇదే దేవుని మార్గములో జీవించుట!**

" కాబట్టి నీవును, నీ సంతానమును బ్రతుకుచు నీ ప్రాణమునకు మూలమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యము విని ఆయనను హత్తుకొనునట్లు జీవమును కోరుకొనుడి" ద్వితీయో 30: 19-20

**నీవు క్రైస్తవునిగా ఎదుగుటకు సహాయ సూచికలు**

1. **బైబిలు చదువాలి :** నీ బైబిలు
2. **ప్రార్థించాలి:** దేవునికీ యేసుక్రీస్తు నామములో ప్రార్థించాలి. నీ అవసరతలు తెల్పి సహాయం కోరాలి!
3. **సంఘం:** యొక్క ఆరాధనలో పాలుపోందాలి! దేవుని వాక్యం సరిగ్గా బోధించే సంఘానికే వెళ్ళాలి.
4. **సాక్ష్యం యివ్వాలి :** ప్రభువైన యేసు నీకు చేసిన కార్యములు నీ స్నేహితులకు చెప్పాలి!





## మా వద్ద ఉచితముగా లభించు కర పత్రాలు

1. రెండు మార్గాలు : జీవ మార్గము – మరణ మార్గము
2. దేవుడు ప్రేమ స్వరూపి.
3. మరణం తర్వాత
4. జీవ మార్గమునకు మెట్లు : తెలుగు, కన్నడ, తమిళం, ఉర్దు, బంజార, మళయాళము, ఒరియా లో లభించును.
5 నూతన ఆరంభము

**ఫోస్టు ఖర్చులు భరించాలి లేదా ఆఫీసునందు వచ్చి తీసుకోవచ్చును.**

**పై కరపత్రాములు పుస్తకములు కావాల్సినవారు సంప్రదించవలసిన చిరునామా :**


**రెవ. డా॥ సామ్యూల్.జె. కడారి**

**గ్లోబల్ గాస్పల్ మినిస్ట్రీస్**

పోస్టు బాక్సు నెంబర్. 1519
సికింద్రబాదు – 500 003. ఎ.పి. ఇండియా.
ఫోన్ నెం : 9849454295

*Rev. Dr. Samuel J. Kadari*
M.A., B.D.I.P.D.T.C. (U.S.A.)

**Global Gospel Ministries**

Raimanguda Village, Gajwel Mandal,
Medak District, A.P. India.
samueljkadari@yahoo.com
Phone : 98494 54295